| | |
|---|---|
| అనుముల మనోహర్ రెడ్డి | కుంచపు వీరబాబు |
| నలమాస రామకృష్ణ | కొనకంటి కరుణాకర్ రెడ్డి |
| శ్రీరామ్ విజయ్ | ఉండేటి కృష్ణ |
| వెంకట నారాయణ | గంధం నాగేశ్వరరావు |



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శుక్రవారం 26, జనవరి 2024

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం




# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిది

- ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ
- జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్





2 లో..

**ఖమ్మం, (సూర్య బ్యూరో):** ప్రజాస్వామ్య దేశంలో ఓటు మనకు వజ్రాయుధం అని, దీనిని ఎన్నికల సందర్భంగా పారదర్శకంగా వినియోగించుకొని మంచి పరిపాలన అందించే వారిని  ఎన్నుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ పాల్గొన్నారు. 14వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ఎన్నికల కమీషన్ సీఐసి అందించిన సందేశాన్ని ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు.

# సమిష్టిగా పనిచేసి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందచేయాలి



8 లో..

- మహబూబాబాద్, ఖమ్మం ఎంపిలు మాలోత్ కవిత, నామా నాగేశ్వరరావు


రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ

జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం, ఖమ్మం

ఖమ్మం రూరల్ మండల ప్రజాప్రతినిధులకు, అధికారులకు & ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

| | | | |
|---|---|---|---|
| చంద్రశేఖర్ కార్యదర్శి వెంకటగిరి గ్రామ పంచాయతీ | శ్రీనివాస్ కార్యదర్శి గుర్రాలపాడు గ్రామ పంచాయతీ | సాయికుమార్ కార్యదర్శి మద్దులపల్లి గ్రామ పంచాయతీ | రామకృష్ణ కార్యదర్శి పెద్దతండ గ్రామ పంచాయతీ |
| సాయికుమార్ కార్యదర్శి గుదిమళ్ళ గ్రామ పంచాయతీ | రాజశేఖర్ కార్యదర్శి ఆరెకోడు గ్రామ పంచాయతీ | హరీష్ కార్యదర్శి కొండాపురం గ్రామ పంచాయతీ | రాంప్రసాద్ కార్యదర్శి [illegible] గ్రామ పంచాయతీ |
| శ్రీనివాస్ కార్యదర్శి ముత్తగూడెం గ్రామ పంచాయతీ | రఘు కార్యదర్శి చింతపల్లి గ్రామ పంచాయతీ | రవీందర్ కార్యదర్శి ఆరెకోడు తండా గ్రామ పంచాయతీ | మురళి కార్యదర్శి [illegible] గ్రామ పంచాయతీ |

# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిది









ఈ సందర్భంగా అందరితో ఓటు హక్కు వినియోగం సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటు ప్రాముఖ్యతను మరింత బలోపేతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా 2011 సంవత్సరం నుంచి జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని తెలిపారు. 2024వ సంవత్సరంలో లోక్ సభ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య పండుగ జరుగుతుందని, ఇందులో అర్హులైన ఓటర్లంతా పాల్గొని ఓటుహక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. మన దేశంలో కులం, మతం, ప్రాంతం, వర్గం, భాష, పేదరికం, ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. భారత దేశ భవిష్యత్తు ఖచ్చితంగా ఓటరు చేతిలో ఉంటుందని, ఎన్నికల సమయంలో సక్రమంగా ఓటు హక్కు వినియోగించు కోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఓటరుగా మనమంతా బాధ్యతగా వ్యవహరించాలని, ఓటు హక్కు వినియోగించు కోవటంలో గర్వపడాలని , సీనియర్ ఓటర్లు ప్రతి ఎన్నికల్లోనూ ఓటు హక్కు వేస్తూ మనకు ఆదర్శంగా ఉన్నారని ఆయన తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు కలెక్టర్ జ్ఞాపికలు అందజేశారు. సీనియర్ సిటిజన్ లకు ఈ సందర్భంగా సన్మానం చేశారు. జిల్లాలో నూతనంగా ఓటు హక్కు పొందిన యువత ప్రతి ఎన్నికల్లోనూ ఓటు హక్కు సక్రమ మార్గంలో, దేశ భవిష్యత్తు దృష్ట్యా ఉపయోగించాలని సూచిస్తూ ఓటరుగా నమోదు చేసుకున్నందుకు వారిని అభినందించి, ఓటర్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా స్వీప్ నోడల్ అధికారి, జిల్లా ఉపాధి కల్పన అధికారి కె. శ్రీరామ్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రతికనిస్తారా ...చంపేస్తారా

**- శ్వాస కోస వ్యాదులతో నరకం చూస్తున్నాం**

**- సింగరేణి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన అంబేద్కర్ వాసులు**

**- అధికారుల హామీతో శాంతించిన వైనం**

సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ శ్వాస కోస వ్యాధులతో తీవ్ర నరకం అనుభవిస్తున్నామని, సింగరేణి మా గ్రామాలను అభివృద్ధి చేయడానికి రాలేదని,మా ప్రాణాలు తీసేదుకు వచ్చిందని,మమల్ని బ్రతకమంటారా,చావమంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు.మండల పరిదిలోని కిష్టారం అంబేద్కర్ కాలనీకి అతి సమీపంలో నిర్మించిన ట్రైన్



లోడింగ్ పాయింట్ (శైలో బంకర్) ఆపివేయాలంటూ గురువారం కాలనీ వాసులు సమాయత్తం అవుతుండగా సమాచారం అందుకున్న పోలీసులు నిరసన కారులను నిలువరించారు. ఈ సందర్భంగా నిరసనకారులకు, పోలీసులకు మధ్య ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. కాలనీ వాసులు మాట్లాడుతూ శైలో బంకర్ (ట్రైన్ లోడింగ్ పాయింట్) నుండి దుమారం బారీగా ఇండ్లపైకి వస్తుండటంతో శ్వాసకోశ వ్యాధులు, కీళ్ల నొప్పులు లాంటి వ్యాదులతో నరకం అనుభవిస్తున్నామని,తమకు న్యాయం చేయాలని పలుమార్లు తెలిపినా అధికారులు పట్టించుకోవటం లేదని మండిపడ్డారు.సంఘటన స్థలానికి కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు చేరుకొని వారం రోజుల వ్యవధిలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వటంతో నిరసనకారులు వెనక్కి తగ్గారు.ఈ కార్యక్రమంలో కొండ నాగరత్నం, పాలకుర్తి రజిని, పాలకుర్తి సుశీల, వేము సందీప్, వాడపల్లి నాగమణి, పాలకుర్తి రాజు, మారోజు నాగేశ్వరరావు, మారోజు శ్రీను, కొత్త లక్ష్మి, కండె నాగరాజు, కడారి రమేష్, వాడపల్లి వెంకటేశ్వరరావు, మరియు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# అరుదైన గౌరవం అందుకున్న సత్తుపల్లి వాసి

**- ఇండియా సర్వీస్ మెడల్ కు ఎంపిక చేసిన కేంద్రం..**

**- పలువురు అభినందనలు..**



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ హైదరాబాద్ కేంద్రంగా రాష్ట్రంలో సేవలందిస్తున్న ఖమ్మం జిల్లా, సత్తుపల్లి వాసి స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్(ఎస్ పీ ఎఫ్ ) కమాండెంట్ నరుకుళ్ళ త్రినాథ్ ను కేంద్రం ఇండియా సర్వీస్ మెడల్ పురస్కారానికి ఎంపిక చేసింది. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా పలువురు ఉన్నతాధికారులు ఆయన్ను అభినందించారు. 1996లో స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సబ్ ఇన్స్పెక్టర్ గా నియమితులైన త్రినాథ్ 2006లో అసిస్టెంట్ కమాండెంట్ గా పదోన్నతి పొందారు, 2023లో ఐపీఎస్ హోదాతో కమాండెంట్ బాధ్యతలు స్వీకరించారు. అతని ఉత్తమ సేవలకు గానూ 2012లో రాష్ట్ర ప్రభుత్వం సేవా పతకం అందజేసింది. 2017 లోనూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేసి సేవా పతకం ప్రధానం చేసింది .హైదరాబాద్ హైకోర్టు, శ్రీ కాళహస్తి, పెద్ద తిరుపతి వెంకటేశ్వర స్వామి టెంపుల్, నాగార్జునసాగర్ డ్యాం, హైదరాబాద్ సచివాలయం ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వర్తించిన త్రినాథ్ ఇండియా సర్వీస్ మెడల్ కు ఎంపిక కావడం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా, దమ్మపేట మండలం, నాచారం కు చెందిన త్రినాథ్ డిగ్రీ వరకు సత్తుపల్లిలో పూర్తి చేశారు. బీఈడీ హైదరాబాద్ మాసబ్ ట్యాంక్, ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ పట్టా అందుకున్నారు. ఎంబీఏ చెన్నైలో పూర్తి చేశారు. ప్రస్తుతం కేంద్ర కార్యాలయం హైదరాబాద్ బుద్ధ భవన్ లో విధులు నిర్వర్తిస్తున్నారు.





## చిన్నారుల కుటుంబాలకు మువ్వా పరామర్శ

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిదిలోని కాకర్లపల్లి గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు నీటి గుంటలో పడి మరణించిన చిన్నారులు కోలా సిద్ధార్థ్ (11), ఈసర వికాస్ (06) కుటుంబాలను మాజీ డిసిసిబి చైర్మన్,టీ.పి.సి.సి మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయబాబు గురువారం పరామర్శించారు. అనంతరం చిన్నారుల చిత్రపటాలకు పూలమాల నివాళ్ళులర్పించారు. మువ్వా వెంట కాకర్లపల్లి గ్రామస్తులు పొదిల్ల మారీశ్వరావు , హెచ్ హరీష్ , హెచ్ రాంబాబు, హెచ్ వెంకటేష్, కొప్పుల నాగేశ్వరరావు , కొప్పుల శ్రీను, స్వామి , కొత్తపల్లి సురేష్,రాఘువ , కిన్నెర శ్రీను ఎస్ కే రహిమాన్ , మువ్వా జగదీష్ , రామకృష్ణ , సత్యం తదితరులున్నారులి



## రాగూర్ లో ఘనంగా ఓటరు దినోత్సవం




**వైరాసూర్యమేజర్ న్యూస్:** స్థానిక ఠాగూర్ విద్యాసంస్థల లోని క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు.ఠాగూర్ విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని ప్రజాస్వామ్యం విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు ద్వారా సరైన నాయకుడిని ఎన్నుకోవాలని,డబ్బులకు, ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అప్పుడే మన ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడుతుందని అన్నారు.అనంతరం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత,డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత.యన్ యస్ యస్ పీఓ. లింగారావు, కృష్ణారావు,మజీద్,వేణు, నరేందర్ ,చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తును తీర్చి విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**పెనుగొండ ఉపేంద్రరావు, ( లైన్స్ క్లబ్ అధ్యక్షులు)**



వైరాసూర్యమేజర్ న్యూస్:ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. తాటిపూడి ప్రాథమిక పాఠశాల యందు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు జవ్వాజి నాగరాజు, అశ్విని దంపతుల కుమారుడు శౌర్య పుట్టినరోజును పురస్కరించుకొని విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన అనంతరం తాటిపూడిలోని ప్రాథమిక పాఠశాలకు ప్రాథమికోన్నత పాఠశాలకు, కొష్టాల పాఠశాలకు, జింకల గూడెం పాఠశాలకు ,మరియు 5 అంగన్వాడి కేంద్రాల విద్యార్థినీ విద్యార్థులకు నోట్ పుస్తకాలు మరియు రాత సామగ్రి పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి రామచంద్రయ్య, జవ్వాజి నాగరాజు, అశ్విని, శౌర్య, కేశ్రీత స్వచ్ఛంద సేవకురాలు తాతా నిర్మల, విజయ్ కుమారి, బి. పుల్లారావు, రవికుమార్, మెహబూబలి, రూప, పంచాయతీ కార్యదర్శి వేణు, సిబ్బంది రామకృష్ణ, జే. వెంకటేశ్వర్లు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పిడియాల వినోద్, కటుకూరి శ్యామ్, సాయి ,అంగన్వాడి సూపర్వైజర్ మాలతి, శారద, రాణి, కిరణ్, నారపోగు సతీష్, కాంపల్లి శ్రీరామ్ గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం





ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని మండలంలో పలు చోట్ల గురువారం ఘనంగా నిర్వహించారు. ఏన్కూర్ ప్రధాన సెంటర్లో విద్యార్థులు మానవహారాన్ని ఏర్పాటు చేసి ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న మండల తహసిల్దార్ శేషగిరిరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుకు ఉన్న ప్రాముఖ్యతను ప్రజలకు వివరించడానికే ప్రతీ ఏటా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఓటు హక్కును ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ,యువకులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. ఏన్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బురద రాగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఏన్కూర్ గురుకుల బాలుర పాఠశాల, కస్తూరిబా బాలికల పాఠశాల తోపాటు తదితర గ్రామాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఓటు హక్కు విలువ తెలియజేస్తూ ర్యాలీలు, మానవహారాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎండిఓ వేణుమాధవ్, ఎంఈఓ జయరాజు, ప్రిన్సిపాలు శ్రీనివాస్ రెడ్డి, కె సైదయ్య, పొట్ట రామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యువత,విద్యార్థులే దేశ భవిష్యత్‌ను నిర్దేశించగలరు

## -ప్రధాని నరేంద్ర మోడీ

సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్






భారత్ భవిష్యత్తు అంతా యువత, విద్యార్థులదేనని భారత ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు.గురువారం దేశ వ్యాప్తంగా జరిగిన నమో, నమో యువ సమ్మేళన కార్యక్రమాన్ని భారతీయ జనతా యువమోర్చా జిల్లా కార్యదర్శి పాల నాగ సురేంద్ర రెడ్డి అధ్యక్షతన, భారతీయ జనతా పార్టీ యువమోర్చా ఆధ్వర్యంలో కళాభారతి నందు ఎల్.ఈ.డి స్క్రీన్ ఏర్పాటు చేసి తిలకించారు. యువతనుద్దేశిస్తూ నరేంద్ర మోడీ ప్రసంగం కొనసాగింది. 2020 నుండి 2047 వరకు వికసిత భారత యాత్రలో భాగంగా ప్రపంచ దేశాలకు భారత్ విశ్వ గురువుగా నిలబెడతానని మాట ఇస్తున్నాని,ఇందులో ముఖ్య భూమిక యువత, విద్యార్థులు పోషించాలన్నారు. యువత,విద్యార్థులు మాత్రమే ఈ దేశ భవిష్యత్ నీ నిర్దేశించ గలరన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి రమేష్, జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పాలనాగ సురేందర్ రెడ్డి, మైనార్టీ మోర్చా నాయకులు రహంతుల్లా , మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు సుభాని, సత్తుపల్లి మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్ ,డిగ్రీ,ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్

ఖమ్మం (సూర్య బ్యూరో)



పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువత, పాఠకులు, విద్యార్థులకు ఉపయోగంగా ఉండే విధంగా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు తదనుగుణంగా చర్యలు చేపట్టాలని పర్సన్ ఇంచార్జ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో 2024-25 ఆర్థిక సంవత్సరము బడ్జెట్ అంచనాలపై సమీక్షించి కమిటీ సభ్యులు 7 అజెండా అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ నిర్వహణ వ్యయంనకు సంబంధించి 2024-25 ఆర్థిక సంవత్సరమునకు బడ్జెట్ అంచనాలను రూపొందించి, సంచాలకులు పౌర గ్రంథాలయ శాఖ, తెలంగాణా హైద్రాబాదు వారి ఆమోదము నిమిత్తం జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్‌ఛార్జ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అధ్యక్షతన సమావేశమై సమావేశంలో ప్రాధాన్యత అంశాలపై చర్చించి కమిటీ ఆమోదము కోరుతూ తీర్మానించడం జరిగింది.

సమావేశంలో అసిస్టెంట్ శిక్షణ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా పంచాయితీ అధికారి హరికిషన్, జిల్లా కేంద్ర గ్రంథాలయ కార్యదర్శి మంజువాణి, ఏఎం.ఓ రవికుమార్, డిప్యూటీ లైబ్రరియన్ వి.అర్జున్, కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆరోగ్య సేవలలో గ్రామీణ వైద్యుల సేవలను వినియోగించుకోవాలి... భాగస్వాములను చేయాలి

## -సింగరేణి మండల అధ్యక్షులుగా వీరయ్య చౌదరి..

## -జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పిట్టల నాగేశ్వరరావు..

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి జనవరి 25) మండలంలోని మారుమూల ప్రాంత గ్రామాలలోసైతం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యుల సేవలను ప్రభుత్వ ఆరోగ్య సేవలలో భాగస్వాములను చేసి వినియోగించుకోవాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ పిట్టల నాగేశ్వరరావు కోరారు. గురువారం సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ లో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సింగరేణి మండ కమిటీని డాక్టర్ పిట్టల నాగేశ్వరావు అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సింగరేణి మండల అధ్యక్షులుగా మండేపూడి వీరయ్య చౌదరి,గౌరవ అధ్యక్షులుగా దాసరి వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షులుగా గణితి సైదులు, గుగులోతు కృష్ణ, గుగులోతు శివ,మండల ప్రధాన కార్యదర్శిగా ఆకారపు రఘు,మండల సహాయ కార్యదర్శులుగా బండి వెంకటేశ్వర్లు, ఎక్ హైమద్ పాష,షేక్ రఫీ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేసి గుర్తింపు నివ్వాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి11న జిల్లా మహాసభ ఖమ్మం పట్టణంలోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప





ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రాష్ట్ర రెవిన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తోపాటు పలువురు ఎమ్మెల్యేలు, రాష్ట్ర అనుభవ వైద్యుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ పాల్గొననున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి,జిల్లా సహాయ కార్యదర్శి గరిదేపల్లి వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం

## - ఘనంగా 14వ జాతీయ ఓటర్ దినోత్సవం

## - ర్యాలీ, మానవహారం చేపట్టిన విద్యార్థులు






పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

ఓటు హక్కు - జన్మహక్కు.. విక్రమార్కుడిలా ఓటు వేయి.. అక్రమార్కుల తాట తీయి...నోటు మాటున ఓటు వేయకు... ప్రజాస్వామ్యాన్ని కాటు వేయకు... ఓటు హక్కు ని వినియోగిద్దాం ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం... బుల్లెట్ కన్నా బ్యాలెట్ బలమైనది... అంటూ పెనుబల్లి కళాశాల,వియ్యం బంజర హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో ఘనంగా నిర్వహించారు. కళాశాల నుండి రింగ్ సెంటర్ వరకు ర్యాలీ ఇచ్చే పట్టారు.ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ అరవింద్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు మంచి పౌరులుగా ఎదగాలని ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు పాటుపడాలని ఆకాంక్షించారు. వియ్యం బంజర హై స్కూల్ విద్యార్థులతో కలిసి మానవహారం చేపట్టి ఓటు వినియోగంపై ప్రతిజ్ఞ పూనారు. సందర్భంగా ప్రజాస్వామ్యం ఓటు వినియోగం ఆవశ్యకతను తాసిల్దార్ ఘంటా ప్రతాప్, ఎంపీడీవో డి. శ్రీనివాసరావు విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి.గురవయ్య, సతీష్ చంద్ర, కాసారావు, రత్నాకర్, శేషగిరి రావు, భాస్కరరావు, నాగేశ్వరరావు ఇతరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

## -14వ జాతీయ ఓటరు దినోత్సవం ర్యాలీలో పాల్గొన్న ఆర్డీవో గణేష్

మధిర :సూర్య (మేజర్ న్యూస్)







అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు కలిగిన వారందరూ ఎన్నికల్లో తప్పనిసరిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఖమ్మం ఆర్డీవో గణేష్ కోరారు. గురువారం 14వ జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని శ్రీనిధి డిగ్రీ మరియు జూనియర్ కాలేజ్ విద్యార్థినీ విద్యార్థులచే ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. తాసిల్దార్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్డీవో గణేష్ తొలుత జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ అనంతరం ప్రతి ఒక్కరూ తాము ఓటు హక్కు కలిగి వుంటామని, ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ 14వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవ స్థకు మూలమైన ఓటును ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని, అలాగే ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. 2024 సంవత్సరం జనవరి ఒకటో తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన యువత తప్పనిసరిగా ఓటు నమోదు కలిగివుండాలని, త్వరలో పార్లమెంట్ ఎన్నికలు వస్తున్నాయని, ఈ సంవత్సరం చాలా ప్రత్యేకమైన సదని, ప్రపంచంలో 60 దేశాల్లో ఎన్నికలు నిర్వహించబడుతున్నాయన్నారు.ఈ కార్యక్రమం లో ఎంఈఓ ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మునిసిపల్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, శ్రీనిధి కాలేజ్ సిబ్బందితోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదరణ ఫౌండేషన్‌లో అన్నదానం

మధిర :సూర్య( మేజర్ న్యూస్)
మధిర మున్సిపాలిటీ పరిధిలోని సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్డులోని ఆదరణ సేవా ఫౌండేషన్ వృద్ధాశ్రమం నందు మధిర పట్టణానికి చెందిన 20వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ముక్తవరపు రాణి - ప్యారి పుత్రిక ముక్తవరపు హర్షిణి జన్మదిన సందర్భంగా గురువారం ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్యారి రాణి మాట్లాడుతూ సేవ చేయడమే లక్ష్యంగా తమ వంతు ఈచిన్న సహాయంగా మానవత్వంతో ఆశ్రమంలో ఉన్నటువంటి వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని.దేవుడు సహకరిస్తే ఇలాంటి సేవా



కార్యక్రమాలు ముందు ముందుకు ఎన్నో కార్యక్రమాలు చేస్తామని. ఇలాంటి సేవ, సహాయక కార్యక్రమాలు చేయడానికి దయచేసి ప్రతి ఒక్కరూ కూడా ముందుకు వచ్చి నిరుపేదలకు సేవలు అందించాలని కోరారు. ఫౌండేషన్ వ్యవస్థాపకరాలు వృద్ధులకు భోజనం అందజేసినందుకు ప్యారి కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులతోపాటు వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.....

# సింగరేణి మండల కేంద్రములో ఓటు హక్కు అవగాహన ర్యాలీ..






సింగరేణి సూర్య మేజర్ న్యూస్
సింగరేణి(కారేపల్లి జనవరి 25) మండల కేంద్రములో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కారేపల్లి లో గురువారం విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు.కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా ఓటు హక్కు విలువను ఎస్సై పుష్పాల రామారావు, ఎంపీడీవో చంద్రశేఖర్, నాయబ్ తహసీల్దార్ కే.లక్ష్మి లు వివరించారు. ఓటు భారత రాజ్యాంగ కల్పించిన హక్కు అని 18 ఏళ్లు నిండిన యువతి, యువకులు ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో....కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులతో ఓటుపై ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భం గా ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం మాట్లాడుతూ ఓటు వజ్రాయు ధమని, భారత పౌరులకు భారత రాజ్యాంగ ప్రధాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇచ్చిన అపూర్వ కానుక అని అన్నారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డీనేటర్లు మోహన్, జయప్రకాశ్, అధ్యాపకులు వేణు, మల్లిక, దుర్గాప్రసాద్, వనిత, పార్ధసారధి, రమ, లక్ష్మినారాయణ, యాకయ్య, రాంబాబు, ఖాసీం, బాబురావు, కవిత, కృష్ణవేణి, పాషా, సుదీర్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు

## -పరిశీలించిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్





ఖమ్మం (సూర్య బ్యూరో)
పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై కలెక్టర్ శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిపై శకటాలు, స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు, అధికారులు,ఉద్యోగులకు ఉత్తమ సేవాపురస్కారాల విషయంలో ఉత్తమ సేవలు, పారామిటర్స్‌లో సాధించిన ప్రగతిని ప్రామాణికంగా తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టరు డి.మధుసూదన్ నాయక్, డీఆర్డీఓ విద్యచందన, జిల్లా విద్యాశాఖధికారి సోమశేఖర శర్మ,ఆర్.టి.ఓ. మహమ్మద్ గౌస్, డి.డి. సోషల్ వెల్ఫేర్ అధికారి సత్యనారాయణ, బి.సి.వెల్ఫేర్ అధికారిణి జ్యోతి, మునిసిపల్ అసిస్టెంట్ కమీషనర్ సత్యనారాయణ,రెవిన్యూ డివిజన్ అధికారి గణేష్, ఫైర్ ఆఫీసర్ జయప్రకాష్, కలెక్టరేట్ ఏ.ఓ.అరుణ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బుగ్గపాడు భూములపై జాయింట్ సర్వేకి ఆదేశం

## - ఎం.ఎల్.ఏ డా.మట్టా రాఘమయి దయానంద్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఆయా గ్రామాల ప్రజలు



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్
మండల పరిదిలోని రుద్రాక్షాపల్లి రెవెన్యూ పరిధిలో 5 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సర్వే నెం.360,361, 43-59 లో ఉన్న ప్రభుత్వ భూములపై జాయింట్ సర్వే నిర్వహించాలని కల్లూరు ఆర్.డి.ఓ అశోక్ చక్రవర్తి, సత్తుపల్లి తహశీల్దార్ ని గురువారం ఆదేశించారు.అటవీ, రెవెన్యూ అధికారులు సమక్షంలో సర్వే జరిపి అర్హత కలిగిన ప్రతి ఒకరికి కలెక్టర్ తో సంప్రదించి న్యాయం చేస్తామని ఆర్.డి.ఓ హామీ ఇచ్చారు. ఆర్.డి.ఓ ని కలిసిన వారిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డి.సి.సి జనరల్ సెక్రెటరి మద్దిశెట్టి సామేల్, పలగాని శ్రీనివాసరావు, కూరం మహేంద్ర, గీగ సురేష్, యడమ మహేష్, మహాదేవ సర్వేశ్వరావు, దుర్గా, తదితరులున్నారు.

# శభాష్ శివబాబు

## - ఎంపి నామా అభినందన



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్
ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మండల పరిది లోని బుగ్గపాడు గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు సంగ్ర వెంకట వీరయ్యకి అత్యధిక మెజారిటీ రావడానికి విశేష కృషి చేసిన శివబాబుని ఎం.పి నామా గురువారం ప్రత్యేకంగా అభినందించి శభాష్ శివబాబు అంటూ మెచ్చుకున్నారు.గత పార్లమెంట్ ఎన్నికల్లో బుగ్గపాడు గ్రామంలో తనకు 1250 ఓట్లు మెజార్టీ వచ్చిందని,రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కూడా మన పార్టీకి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా కృషి చేయాలని , మీకు ఎటువంటి సమస్య వచ్చినా,మీ గ్రామానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు,మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, మున్సిపాలిటీ చైర్మన్ కూసంపూడి మహేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దొడ్డా శంకర్ రావు, వల్లభనేని పవన్,సోషల్ మీడియా వినుకొండ వెంకటేశ్వరరావు తదితరులున్నారు.



# ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి..

**-రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు..**
**-ట్రాఫిక్ రూల్స్ పాటించడంలో విద్యార్థులే ముందుండాలి..**
**-సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ఐ షాహీనా**





అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ప్రమాదాలను నిరోధించడంలో యువత ప్రముఖ పాత్ర పోషించాలని స్థానిక ఎస్సై షాహీనా సూచించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారంమండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక ఎస్సై విద్యార్థులకు ఉపాధ్యాయులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, మైనర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనం నడపరాదన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని, కుటుంబ సభ్యులు ఎంతో బాధను అనుభవిస్తున్నారన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించడంలో విద్యార్థులు ముందుండాలన్నారు. ప్రతి ఒక్కరూ చదువు పట్ల శ్రద్ధ చూపాలని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలని, విద్యార్థులు ఉన్నత శిఖరాలను అవరోధించి పాఠశాలకు గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం ఆమె సిబ్బందితో కలిసి పలు గ్రామాల్లో వాహనాల తనిఖీ నిర్వహించి వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనదారులందరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే కేసులను నమోదు చేస్తామని, మద్యం సేవించి ఎట్టి పరిస్థితులను వాహనాలు నడపరాదని నడిపితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. త్రిబుల్ డ్రైవింగ్ చేయవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వద్దన్నారు. ఈ కార్యక్రమాల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులున్నారు.

## ఓటు వజ్రాయుధం ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి





గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) - ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని, ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగించుకోవాలని గుండాల తహసిల్దార్ రంగా, ఎంపీడీవో సత్యనారాయణ, సిఐ రవీందర్, ఎస్సై కిన్నెర రాజశేఖర్ సూచించారు. అంతర్జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని 18 సంవత్సరాలు నిండిన స్త్రీ పురుషులు ఓటు హక్కుకై దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వలి హజరత్, ఆర్ఐ నాగేశ్వరరావు, గుండాల గ్రామపంచాయతీ కార్యదర్శి రామ్మోహన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పార్వతమ్మ, ఐసిడిఎస్ సిడిపిఓ మంగతారా, అంగన్వాడీ సూపర్వైజర్లు, టీచర్లు, వివిధ శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - టేకులపల్లి మండలంలోని తావుర్యా తండాలో ఎస్ఎఫ్ నిధులు రు.20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య, స్థానిక సర్పంచ్ తేజవత్ .రమేష్ లుగురువారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్య మన్నారు. పంచాయతీ భవన నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరబాబు, ఎంపీఓ గణేష్ గాంధీ, ఏఈ సలార్, కార్యదర్శి అజయ్, కాంగ్రెస్ నాయకులు సురేందర్, పోశాలు, గణేష్, మధురెడ్డి, భద్రు, మంగిలాల్, ఖానా, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన ఉపాధ్యాయులు

టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - ప్రతి పాఠశాలలో ఓ మొక్కను నాటాలని గిరిజన సంక్షేమశాఖ సెక్రటరీ శరత్ ఐఏఎస్ ఆదేశాల మేరకు టేకులపల్లి మండలం గంగారం ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో హెచ్ ఎం వాల్య ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటారు. ఈ మొక్కలకు ప్రకృతి హరిత దీక్ష భావితరాలకు రక్షా అంటూ.. ప్రతి పాఠశాలలో హెర్బల్ గార్డెన్ ఏర్పాటు చేయాలని మొక్కలను ప్రకృతి హరిత దీక్షా వ్యవస్థాపకుడు మొక్కల రాజశేఖర్, జిల్లా సభ్యులు ఎం.బాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బుగ్గ వెంకటేశ్వర్లు, పునెం నర్సయ్య, రాంబాబు, టి.వేంకటేశ్వర్లు, నంద, పిఎస్‌హెచ్ఎం రామనాధం, కవిత, బిచ్చా, స్వామీ వర్మ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



## తండ్రి జ్ఞాపకార్థంగా గిరిజన విద్యార్థులకు పరుపుల వితరణ

**-చర్ల వాసి చిప్పా శ్రీనివాసరావు....**



చర్ల, సూర్య (మేజర్‌న్యూస్) - తన నాన్న జ్ఞాపకార్థం చిన్నతనంలోనే సేవ చేసే ఆలోచన వచ్చిందని, అందరి ఆశీర్వాదం ఉంటే ఇక ముందు కూడా సామాజిక సేవలో భాగంగా తన శక్తి మేరకు చర్ల ప్రాంతంలోనే ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసే ఆలోచన ఉందని, సహాయం చేస్తానని చిప్పా శ్రీనివాసరావు తెలిపారు. చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయం విద్యార్థులకు చర్ల వాసీ, హైదరాబాద్ మియాపూర్ జోన్ బచ్ పన్ పాఠశాలల డైరెక్టర్ చిప్పా శ్రీనివాసరావు, సత్యవాణి దంపతులు పరుపులను వితరణగా అందచేసారు. తన తండ్రి చిప్పా లక్ష్మి నారాయణ జ్ఞాపకార్థం వారు ఈ వితరణ చేసారు. బుధవారం కొమరం భీం విద్యార్ది నిలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిదిగా హాజరయిన సేవాభారతి తెలంగాణ ప్రాంత సేవా ప్రముఖ్ వాసు సమక్షంలో పరుపులను అందచేసారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ హైదరాబాద్ లో పాఠశాలలు నిర్వహిస్తూ పుట్టిన గడ్డపై ఉన్న మమకారంతో ఇక్కడి విద్యార్దుల యోగ క్షేమాలు తెలుసుకుంటూ వారి అవసరాలను తీర్చడం అబినందనీయమన్నారు. చర్లలోని విద్యార్ది నిలయం కు పలువురు దాతలు తమ సహకారం అందచేస్తూ బియ్యం, వస్తు సహకారం అందచేసి ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. భవిష్యత్తులోనూ ఇక్కడి విద్యార్దులకు సహకారం అందించాలన్నారు. కొమరం భీం విద్యార్దులు క్రమ శిక్షణకు మారుపేరుగా నిలిచారని, వీరిని మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో వసతి గృహ నిర్వహకుల కృషి మరువలేనిదని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రాంత సేవా ప్రముఖ్ శివశంకర్, వనవాసీ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, రాంచందర్ రావు, రామాచారి, సుమన్, జవ్వాది మురళీకృష్ణ, గోగికార్ రాం లక్ష్మణ్, చిప్పా నరసింహమూర్తి, గొంది శోభన్, నిలయ ప్రముఖ్ ప్రసన్న కుమారి, సురేష్ పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవం



గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) - అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఐసిడిఎస్ సిడిపిఓ మంగతారా, సూపర్వైజర్లు ఖలీదాబేగం, రాజ్యలక్ష్మి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రంగా, సీఐ రవీందర్, ఎస్సై కిన్నెర రాజశేఖర్, ఎంపీఓ వలి హజరత్, ప్రధానోపాధ్యాయురాలు పార్వతమ్మ, అంగన్వాడీ టీచర్లు పద్మ, ధనమ్మ, పూలమ్మ, కౌసల్య, కోమల తదితరులు పాల్గొన్నారు.



# మణుగూరు మున్సిపాలిటీని గ్రామ పంచాయితిగా చేయాలి

**- ఎన్నికలు నిర్వహించాలి**
**- హైకోర్ట్ నందు కేసు వేసిన ఆదివాసి సేన**



మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్) - గత 18 సంవత్సరాలుగా రాజ్యాంగ విరుద్ధంగా మణుగూరు గ్రామ పంచాయితిని మున్సిపాలిటీగా కొనసాగిస్తున్న విషయములో మున్సిపాలిటీని రద్దు చేసి, తిరిగి గ్రామపంచాయితిగా ఏర్పాటు చేయాలని ఆదివాసి సేన అద్వర్యంలో .హైకోర్ట్ లో కేసు వేయడం జరిగింది. గురువారం ప్రధాన న్యాయమూర్తి తో కూడిన ధర్మాసనం విచారిస్తూ ప్రభుత్వం వారిని కౌంటర్ వేయమని నోటీస్ ఇస్తూ తదుపరి నాలుగు వారాలకు వాయిదా వేసినారని, ఈ సందర్భంగా పిటిషనర్ తరుపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ షెడ్యూల్ ప్రాంతాలకు మునిసిపాలిటీ వర్తించే విధంగా పార్లమెంట్ లో ఎలాంటి చట్టం చేయలేదని, గత 18 సంవత్సరాలుగా అన్యాయంగా రాజ్యాంగ విరుద్ధంగా మునిసిపాలిటీ పేరిట పరిపాలన చేస్తూ పేద ప్రజలకు దక్కాల్సినటువంటి ఉపాధి అవకాశాలు, ఆదివాసీలకు చెందాల్సినటువ%శీ%టి రిజర్వేషన్లు దక్కకుండా అన్యాయం జరుగుతుందని వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా ఆదివాసి సేన రాష్ట్ర నాయకులు వజ్జా జ్యోతిబసు, మణుగూరు మండల ప్రధాన కార్యదర్శి కోడి నాగరాజు, కార్యదర్శి పునెం నాగరాజు మాట్లాడుతూ ఇప్పటి వరకు పరిపాలించిన ప్రభుత్వాలు షెడ్యూల్ ప్రాంత ఔన్నాత్యాన్ని కాపాడడంలో విస్మరించార న్నారు. ముఖ్యముగా ప్రజా ప్రతినిధులు ఈ విషయాన్ని గిరిజన సలహా మండలిలో గానీ,శాసనసభ వేదికగా జరుగుతున్నా ఈ అస్తవ్యస్త పరిపాలన పైన దృష్టి సారించకపోవడం తీరని అన్యాయం అని, మునిసిపాలిటీ పేరుతో అధికారుల పాలన అని చెబుతూ అవినీతి అక్రమాలు, దోచుకుని దాచుకోవడం జరిగిందన్నారు. గిరిజన జీవితాలలో ఏ మాత్రం మార్పు రాలేదని, గత 18 సంత్సరాలుగా అధికారులు పాలన చేస్తుంటే రాజ్యాంగానికి, ఆదివాసులకు ఇచ్చిన గౌరవం ఈపాటిదో ప్రజలందరూ అర్థం చేసుకోవాలని వారు అవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సేన నాయకులు గనిబోయిన ముత్తయ్య, బండారు కృష్ణ, రామకృష్ణ, సోడే రవికుమార్, అఖిల్, చంటి, జయంత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తున్న వ్యక్తి అరెస్టు

**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - చుంచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని బాబుక్యాంప్ ఏరియాలోని హిందూ దేవాలయాలకు, మసీదులకు, అక్కడ నివసించే సామాన్య ప్రజల చిరునామాలకు మతవిద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఉత్తరాలు రాస్తున్న వ్యక్తిని నిన్నసాయంత్రం చుంచుపల్లి పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వివరాలను వెల్లడించారు. బాబుక్యాంప్ కు చెందిన గైక్వాడ్ కైలాష్ కుమార్ అను వ్యక్తి అశ్వాపురంలోని హెవీ వాటర్ ప్లాంట్ లో సీనియర్ క్లర్క్ గా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.అయితే ఇతను గత మూడు నెలలుగా మాస్క్ కట్టుకొని కొత్తగూడెం పట్టణ పరిసర ప్రాంతాల్లోని వివిధ ఏరియాల లోని పోస్ట్ బాక్స్ లలో అసభ్యకరమైన పదజాలంతో మతపరమైన విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా, బాబు క్యాంప్ ఏరియాలోని కొంతమంది మహిళలపై కూడా వారి శరీర భాగాలను అసభ్యంగా వర్ణిస్తూ లెటర్స్ వేసినట్లుగా తెలిపారు.గత సంవత్సరం నవంబర్ నెలలో జిహాద్ పేరుతో బాబు క్యాంపు లోని వెంకటేశ్వర స్వామి దేవాలయానికి బెదిరింపు లెటర్స్ పంపించిన విషయంలో ఇతనిపై మొదటి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. హిందూ దేవాలయాలకు ముస్లింల పేరుతో, మసీదులకు హిందూ దేవాలయాల పేరుతో మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా లెటర్స్ పంపుతున్న ఇతనిపై చుంచుపల్లి పోలీస్ స్టేషన్లో 06 కేసులను నమోదు చేయడం జరిగిందని తెలిపారు. చుంచుపల్లి పోలీసులు సీసీటీవీ పుటేజీ ఆధారంగా బుధవారం సాయంత్రం 6గంటల సమయంలో అరెస్టు చేయడం జరిగిందన్నారు.ఎవరైనా మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించినా, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఒకరి మత సాంప్రదాయాలను మరొకరు గౌరవించినప్పుడే మత సామరస్యం నెలకొంటుంది. ప్రజల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగిస్తే ఎంతటి వారైన సహించేద న్నారు.నిందితులని పట్టుకోవడానికి చాకచక్యంగా వ్యవహరించిన కొత్తగూడెం డిఎస్పీ రహమాన్, చుంచుపల్లి సిఐ పెద్దన్న కుమార్, ఎస్సై ప్రవీణ్ కుమార్, సిబ్బందిని అభినందించారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేయించుకోవాలని తహశీల్దారు డి.జగదీశ్వర్‌ప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలతో ముగ్గుల పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ భ్రమరాంబిక సమేత మల్లిఖార్జున స్వామి ఆలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు విద్యార్థులు మండల అధికారులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఓటుహక్కు, ప్రాధాన్యత, తదితర విషయాలను విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నపూర్ణ, సబ్‌ఇన్స్పెక్టర్ ఎస్సై.షాహిన, ఎంపీఓ సబ్న, జడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు ఏ.వెంకటేశ్వరరావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రావు సర్పంచ్ బోడా పద్మ, రెవిన్యూ సిబ్బంది, పోలీస్ శాఖ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# బూత్ అధ్యక్షుల సమావేశానికి తరలి వెళ్లిన ఇల్లందు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - హైదరాబాద్ ఎల్‌బి స్టేడియంలో ఏఐసిసి అధ్వర్యంలో గురువారం జరిగే బూత్ అధ్యక్షుల సమావేశానికి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి సైదులు ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులో హైదరాబాదుకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి సైదులు మాట్లాడుతూ హైదరాబాదులో ఎల్బీ స్టేడియంలో మధ్యాహ్నం మూడు గంటలకు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖ్యఅతిథిగా పాల్గొంటున్న బూతు మండల అధ్యక్షుల రాష్ట్ర సమావేశానికి మండల నాయకులు పార్లమెంటు బూతుల అధ్యక్షులు హైదరాబాదుకు బయలుదేరుతున్నట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ఏ విధంగా అయితే బూతు అధ్యక్షుల కు శిక్షణ ఇచ్చారో అదేవిధంగా రానున్న పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి బూతు అధ్యక్షులకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి సైదులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు అరుకాల రాజయ్య, శంకర్, భూక్యా శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# పదోతరగతిలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - పదో తరగతిలో వంద శాతం సాధన కోసం ఫలితాలపై సమీక్ష సమావేశాన్ని బుధవారము గంగారం ఆశ్రమ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం బి.వాల్య నిర్వహించారు. వంద శాతం సాధన కోసం అందరు కృషి చేయాలనీ, అధికారుల ఆదేశానుసారం ప్రతి రోజూ స్పెషల్ తరగతులు విధిగా హాజరు కావాలని విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి పాసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని హెచ్‌ఎం వాల్యా అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలు నాయక్, రాంబాబు కవిత, నంద, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రింగ్ పనులు నిర్వహించే కాంట్రాక్ట్ కార్మికుడి మృతి



మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్)- మణుగూరు మండలం రామానుజవరం గ్రామంలో రైల్వే బ్రిడ్జి సెంట్రింగ్ పనులు నిర్వహించే ఎస్‌ఆర్సి కంపెనీ క్యాంపలో తమ్మిశెట్టి పెద్దిరాజు అనే కాంట్రాక్ట్ కార్మికుడు మృతి చెందాడు. సారపాకకు చెందిన వాడిగా గుర్తింపు.

# ఇల్లందు ఏరియాలో విజిలెన్స్ వ్యాసరచన విజేతలు





ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)- విజిలెన్స్ అవగహన వారోత్సవాల సందర్భముగా సింగరేణి వ్యాప్తంగా నిర్వహించిన వ్యాసరచన పోటిలలో ఇల్లందు ఏరియా నుండి మొదటి, ద్వితీయ బహుమతులను యాజమాన్యము ప్రకటించింది. 'దేశం కోసం అవినీతి కు పాల్పడ వద్దు' అనే అంశంపై నిర్వహించిన పోటిలలో పాల్గొని గెలుపొందిన ఉద్యోగులు అజ్మీర కిశోర్, కమ్యూనికేషన్ కోఆర్డినేటర్, మొదటి బహుమతి, సిలబొయిన వేణు, జనరల్ మజ్దూర్, పర్సనల్ విభాగం, జి.నవీన్ కుమార్, యం.వి డ్రైవర్, కె.ఓ.సి-2 ద్వితీయ బహుమతులు గెలుపొందిన విజేతలకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించే వేడుకలలో బహుమతులను ఏరియా జియం జాన్ ఆనంద్ చేతులమీదుగా అందించబడును. ఈ సందర్భముగా డి.జి.యం.(పర్సనల్)జి.వి మోహన్ రావు, మేనేజర్ సౌరబ్ సుమన్ ఇతర అధికారులు, ఉద్యోగులు విజేతలను అభినందించారు.

# మణుగూర్ ముద్దు బిడ్డకు -అరుదైన గౌరవం



మణుగూర్, సూర్య (మేజర్‌న్యూస్) - మండలం రామానుజవరం గ్రామానికి చెందిన జైలర్ యడారి రాంబాబు (రామయ్య)కు అరుదైన గౌరవం దక్కింది. ఈ నెల 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి చేతుల మీదగా అత్యుత్తమ సేవా పురస్కారం అందుకోబోతున్నారు.

# గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై తేలని లెక్కలు..

**ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పని సర్పంచ్..**

**సర్పంచ్ ఉప సర్పంచ్ పై గ్రామస్తులు, వార్డు మెంబర్లు పోలీసులకు ఫిర్యాదు....**





దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) - 2019,20 సంవత్సరంలో గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంపై పంచాయతీ క్షేత్రస్థాయి అధికారులు పలుమార్లు లెక్కలు తేల్చి గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ పంచాయతీ నిధులు 30 లక్షల 98,650 రూపాయలు దుర్వినియోగం చేశారని తేల్చి సర్పంచ్ ఉప సర్పంచ్ లను విధుల నుండి తొలగించారు ఈ క్రమంలోనే సర్పంచ్ ఉప సర్పంచ్ లు కోర్టు ను అశ్రయించి పంచాయతీ నిధులు దుర్వినియోగం చేసామనే ఆరోపణలు చేసి అక్రమంగా తొలగించారని కోర్టుకు సర్పంచ్ ఉప సర్పంచ్ విన్నవించుకున్నారు అంతేకాకుండా జిల్లా కలెక్టర్ విధులను తొలగించిన తేదీలను తారుమారు చేసి కోర్టు ను ఆశ్రయించగా సర్పంచ్ ఉప సర్పంచ్ ల సస్పెన్షన్ కాలం ముగిసినందున విధులలో చేరేందుకు వెంటనే కలెక్టర్ అనుమతినివ్వాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది ఈ దిశలోనే విధులలో చేరి చెక్ పవర్ సంపాదించుకున్న సర్పంచ్ ఉప సర్పంచ్ లు విధులలో కొనసాగుతున్నారు అంతేకాకుండా ఇటీవల కాలంలో సంబంధిత గ్రామపంచాయతీ జిల్లా అధికారులు 30 లక్షల 98 వేల 650 రూపాయలు దుర్వినియోగం అయ్యాయని లెక్కతేల్చిన పైకాన్ని మరల కుదించి 5 లక్షల 49వేల 750 రూపాయలు దుర్వినియోగం అయినట్లు అధికారుల వద్ద నుండి గ్రామపంచాయతీకి సమర్పించారు ఇదిలా ఉంటే ఈనెల 22వ తేదీ నిధుల దుర్వినియోగంపై గ్రామ సభను ఏర్పాటు చేసి లెక్కలు తేల్చాలని ఉద్దేశంతో పంచాయతీ గ్రామ ప్రజలు గ్రామ సభకు రావడంతో ఆరోపణలు ఎదుర్కొంటున్న సర్పంచ్, ఉప సర్పంచులు గ్రామ సభకు దుమ్మా కొట్టడంతో ఈనెల 25వ తేదీకి వాయిదా వాయిదా వేశారు వాయిదా వేసిన గురువారం గ్రామ సభకు సర్పంచ్ ఒక్కరే హాజరు కావడంతో స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రజలు, గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంపై సర్పంచ్ ను నిలదీయగా సమాధానం లేకపోవడంతో వార్డు సభ్యులు గ్రామ ప్రజలు నిధులు దుర్వినియోగం చేసిన సర్పంచ్ ఉప సర్పంచ్ ల పై లిఖితపూర్వకంగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు సిపిఐ పార్టీ జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కరరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎండి వలీపాషా, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గట్టిపాటి సత్యం, మరియు గ్రామ ప్రజలు గ్రామ సభలో పాల్గొని గ్రామపంచాయతీ నిధుల అధికారులను సర్పంచ్ నిలదీశారు.

# ఉపకార వేతనాలు రద్దుపై పార్లమెంట్ లో చర్చించాలి

**- జిల్లా మైనార్టీ అధ్యక్షుడు యాకూబ్ పాషా**

**- ఎంపీలు నామా, కవితలకు వినతి**



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - కేంద్ర మైనారిటీ మంత్రిత్వ శాఖ ద్వారా 2005 నుండి అమలవుతున్న కేంద్ర మైనారిటీ ఉపకార వేతనాలను రద్దు చేయటం పట్ల ఈ నెల 31 నుండి జరగనున్న పార్లమెంట్ సమావేశాల్లో చర్చించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండి. యాకూబ్ పాషా ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు, కవితలను కోరారు. ప్రధానమంత్రి 15 సూత్రాల పథకంలో భాగంగా 2005 నుండి దేశవ్యాప్తంగా గల పేద మైనారిటీ విద్యార్థుల కొరకు ప్రి-మెట్రిక్, పోస్ట్ మెట్రిక్, మెరిట్ కమ్ మీన్స్ ఉపకార వేతనాలను అందించటం జరుగుతుందని, కానీ 2022లో ఉపకార వేతనాలను పొందటానికి ఆన్‌లైన్ లో దరఖాస్తులను స్వీకరించి నేటి వరకు ఉపకార వేతనాలు విడుదలకు నోచుకోలేదని, అదేవిధంగా గత ఏడాది ఆన్లైన్ లో దరఖాస్తులు స్వీకరించే వెబ్ సైట్‌ను నిలుపుదల చేశారని ఆరోపించారు. ఒక్క మైనారిటీలకు తప్ప మిగిలిన అన్ని వర్గాల వారికి ఉపకార వేతనాలను అందిస్తున్న కేంద్ర ప్రభుత్వం మైనారిటీ వర్గాలకు మాత్రం అణగదొక్కాలనే కుట్ర చేస్తుందని, దీని కారణంగా దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. 2023, 2024 సంవత్సరానికి చెందిన ఉపకార వేతనాలకు ఆన్ లైన్ ప్రారంభించి 2022లో స్వీకరించిన దరఖాస్తులకు ఉపకార వేతనాలు చెల్లించే విధంగా పార్లమెంట్ లో చర్చించి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు.

# ఇల్లందు ఏరియా ఉత్తమ ఉద్యోగులు వీరే



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)- 75వ గణతంత్ర దినోత్సవం ను పురస్కరించుకొని సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా నందు ఉత్తమ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను సింగరేణి యాజమాన్యం ప్రకటించింది. ఈ సందర్భంగా ఉత్తమ అధికారి ఉత్తమ సింగరేణియన్ మరియు ఉత్తమ ఉద్యోగులు పురస్కారాలకు ఎంపిక కాబడిన ఉద్యోగులపేర్లను ఏరియా జనరల్ తెలియజేశారు. బోడ నాగేశ్వరరావు(ఇఇ) - ఏరియా స్టోర్ (ఏరియా ఉత్తమ అధికారి), వై.కుమార్ సింగ్, ఈ.పి. ఆపరేటర్, జె.కె.ఓ.సి. ఉత్తమ (సింగరేణియన్) వీరికి కొత్తగూడెంలోనిప్రకాశం స్టేడియం నందు సెంట్రల్ ఫంక్షన్ లో సన్మానము చేయబడుననీ తెలిపారు. అదేవిధంగా చోలేటి సంజీవ చారి - ఈ.పి. ఆపరేటర్- జె.కె.ఓ.సి (ఉత్తమ ఉద్యోగి), వజ్జరపు శ్రీనివాస రెడ్డి - జనరల్ మజ్దూర్, జె.కె.ఓ.సి (ఉత్తమ ఉద్యోగి), ఎల్లబోయిన రాములు - ఈ.పి. ఆపరేటర్, కె.ఓ.సి-2 (ఉత్తమ ఉద్యోగి), బండి సీతారాములు - ఫిట్టర్, కె.ఓ.సి-2 (ఉత్తమ ఉద్యోగి)ఉన్నారు. ఉద్యోగ పురస్కారానికి ఎంపిక కాబడిన ఉద్యోగులను స్థానిక 24 ఏరియా లోని రన్స్ అండ్ గోల్స్ స్టేడియం నందు నిర్వహించబడే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జి.ఎం జాన్ ఆనంద్ గారి చేతుల మీదుగా సన్మాన0 చూస్తారని,కావున ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో హాజరు కావాలని కోరారు.



# వాలీబాల్ టోర్నమెంట్ను ప్రారంభించిన పోలెబోయిన శ్రీవాణి

కరకగూడెం, సూర్య(మేజర్ న్యూస్) - మండల పరిధిలోని చొప్పలా గ్రామ పంచాయతీలో శ్రీ సారలమ్మ తల్లి జాతర మహోత్సవం సందర్భంగా వివేకానంద యూత్ ఆధ్వర్యంలో కరకగూడెం, పినపాక, తాడువాయి, మంగపేట, గుండాల, ఆళ్లపల్లి, ఏటూరు నాగారం, మండలాల క్రీడాకారులకు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీలను పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, సమత్ బట్టుపల్లి సర్పంచ్ పోలెబోయిన శ్రీవాణి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు, ఉత్సాహాన్ని ఆనందాన్ని ఇస్తాయని స్నేహభావం పెంపొందిస్తాయని అన్నారు..అలాగే క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు.ఈ కార్యక్రమంలో కరకగూడెం జెడ్పీటసీ కొమరం కాంతారావు, చొప్పాలా సర్పంచ్ జవ్వాజి రాధ, దేవర బాల ఢిల్లీ సరోజిని మాజీ సర్పంచులు పోలేబోయిన తిరుపతయ్య, మోకాళ్ళ పాపారావు, సీనియర్ నాయకులు ఎట్టి నరసయ్య , గ్రామ పెద్దలు,మండల నాయకులు మల్లూరి సందీప్, తోలేం వెంకటఅప్పారావు, అయ్యోరు శంకర్‌స్వామి, తోలెం రాజేష్, కార్యకర్తలు యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# గుడిసె వాసులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

**- ఎమ్మెల్యే కోరంకు వినతి పత్రాన్ని సమర్పించిన సిపిఎం.**

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్)- ఇల్లందు స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య ను సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం గురువారం కోరం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఇల్లందు లో ఉన్న సున్నం రాజయ్య నగర్,దేవులపల్లి యాకయ్య నగర్, మల్లు స్వరాజ్యం నగర్ లలో నివసిస్తున్న నిరుపేద గుడిసె వాసులకు ఇంటి నెంబర్లు, త్రాగునీరు,కరెంటు సదుపాయం లాంటి మాలిక సదుపాయాలు కల్పించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం వినతి పత్రం అందజేశారు. గత ఐదు సంవత్సరాలుగా గిరిజనులు, ఇతర పేదలు గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారని, వారిపట్ల గత పాలకులు కక్ష పూరితంగా వ్యవరించారని వారికి త్రాగు నీరు, విద్యుత్ సౌకర్యం కూడా ఇవ్వలేదని పార్టీ మండల కార్యదర్శి అబ్దుల్ నబి ఎమ్మెల్యే కోరం కనకయ్యకు తెలిపారు . గుడిసె వాసుల పట్ల అధికారులు నిరంకుశంగా వ్యవహరిస్తూ వచ్చారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన అందిస్తూ పేదల కుటుంబాలలో వెలుగులు నింపాలని చూస్తున్న సందర్భంలో ఇల్లందు ఎమ్మెల్యే కనకన్న గుడిసె వాసుల పట్ల మానవతా దృక్పథంతో గుడిసెలకు గ్రామ పంచాయితీ ల ద్వారా ఇంటి నంబర్లు, త్రాగు నీరు, మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా, విద్యుత్ సౌకర్యం కల్పించే లాగ అధికారులతో మాట్లాడి గుడిసె వాసుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.దానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య సానుకూలంగా స్పందిస్తూ అధికారులతో మాట్లాడుతా నని అన్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆలేటి కిరణ్ కుమార్, మన్యం మోహన్ రావు, మాదారపు వెంకటేశ్వర్లు, సర్వన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సమిష్టిగా పనిచేసి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందచేయాలి







**– మహబూబాబాద్, ఖమ్మం ఎంపిలు మాలోత్ కవిత, నామా నాగేశ్వరరావు**

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్న్యూస్) –ప్రజా ప్రతినిధులు, అధికారులు ఒక టీముగా పనిచేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందజేయాల్సిన బాధ్యత ఉందని మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు దిశా కమిటీ చైర్మన్ మాలోత్ కవిత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు దిశా కమిటీ కో చైర్మన్ నామా నాగేశ్వరరావు తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై దిశా కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్, కో–చైర్మన్ మాట్లాడుతూ ఇల్లందులో రైల్వే స్టేషన్ ఏర్పాటుపై 26.11.2022న నిర్వహించిన దిశాకమిటి సమావేశంలో చర్చించామని ప్రగతి తెలియజేయాలని రైల్వే అధికారులను ఆదేశించారు. రైల్వేస్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందజేయాలని పార్లమెంట్ సభ్యులు తెలిపారు. కొత్తగూడెం నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే రైళ్లు రద్దు చేయడంపై కమిటీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు రైల్వే అధికారులు సమాధానం ఇవాలని చెప్పగా మార్చి మాసాంతం వరకు అన్ని రైళ్లు పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని రైల్వేశాఖ అధికారులను ఆదేశించారు. భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతి వైద్యుల నియమాకానికి అలాగే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సదరం క్యాంపులు నిర్వహణకు చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. ఏజెన్సీ ప్రాంతమైన చర్లలో ఆరోగ్య సేవలు మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టాలని చెప్పారు. కరోనా సమయంలో వైద్యులు ప్రాణాలను తెగించి ఒక టీముగా ప్రజలకు వైద్య సేవలు అందించాలని అభినందించారు. కమిటీ సభ్యుల సలహాలు సూచనలు పాజిటివ్గా తీసుకొని ముందుకు పోవాలని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకంలో మంజూరు చేసిన పనులు, చేపట్టిన పనులు, చేపట్టాల్సిన పనులపై సమగ్ర నివేదికలు అందచేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నూతన మరుగుదొడ్ల నిర్మాణానికి ఎంపీడీవో కార్యాలయాల్లో దరఖాస్తులు చేసుకోవాలని వారు సూచించారు. సింగరేణి కాలరీస్ నుండి రావాల్సిన డిఎంఎఫ్టి, సిస్ఆర్ నిధులపై నివేదిక అందజేయాలని సింగరేణి అధికారులకు సూచించారు. తాము ప్రతిపాదించిన పనులకు కూడా సి ఎస్ ఆర్ నిధులు ఇవ్వలేదని చెప్పారు. తాలిపేరు ప్రాజెక్టుకు మూడు గేట్లు ఏర్పాటు చేయాలని, రానున్న సీజన్ నాటికి పంట కాలువలు పూడికతీత పనులు చేపట్టి సమృద్ధిగా పంటలకు నీరు అందించాలని వారు సూచించారు. రానున్న వేసవిలో మంచినీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని చెప్పారు. 257 మారుమూల గ్రామాలకు త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం పనులు చేపట్టామని 247 గ్రామాలో పనులు పూర్తికాగా 10 పనులు పురోగతిలో ఉన్నట్లు చెప్పారు. పాండురంగాపురం నుండి భద్రాచలం వరకు రైల్వేలైన్ పొడిగింపు చర్యలను అడిగి తెలుసుకుని, నివేదికలు అందచేయాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ అటవీ అనుమతులు జాప్యం వల్ల గిరివికాసం బోర్లు వేయడంలో ఆలస్యం జరిగిందని మార్చి మాసంతం వరకు పూర్తి చేస్తామని చెప్పారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో జాతీయ రహదారిపై ఆర్చిలు ఏర్పాటు చేయడానికి అనుమతులు జారీ చేయాలని జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. సదరం క్యాంపులు నిర్వహణ సమాచారం వివిధ ప్రచారం మాధ్యమాల ద్వారా తెలియజేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఆళ్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పనకు ప్రతిపాదనలు అందజేయాలని చెప్పారు. సబ్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీల నియమాకానికి చర్యలు చేపడతామని కలెక్టర్ సూచించారు. ఆస్పత్రుల్లో సౌకర్యాలు కల్పనకు నివేదికలు అందజేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూదన్ రాజు, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపిపిలు, దిశా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర క్యాలెండర్ ఆవిష్కరణ



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్** సర్ధార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనలను ముందుకు తీసుకువెళ్ళాలనే ఉద్దేశ్యంలో బాగంగా బుధవారం ఖమ్మంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. బోడపట్ల సుదర్శన్రావు అధ్యక్షతన జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణ సభలో ముఖ్య అతిథులుగా సంఘం గౌరవ అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూ కొత్తగా ఏర్పడినటువంటి ప్రభుత్వం గీతకార్మికులకు ఇచ్చినటువంటి హామీలను అమలుపరచాలని, ప్రమాదానికై గురై చనిపోయిన వారికి, శాశ్వత వికలాంగులకు రూ 10 లక్షలు , తాత్కాలిక వికలాంగులకు 1లక్ష రూపాయలు ఎక్స్గ్రేషియా నెల రోజుల లోపు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి అంజయ్య మరియు గడ్డం వెంకటేశ్వరరావు, పుల్లెమల శ్రీనివాసరావు, గడ్డం చందర్రావు, పల్లె నరసింహారావు, గోదా నరసింహారావు, పల్లె వీరబాబు, మండల శ్రీనివాసరావు, కుంచాల వెంకట్ (డిటిపి సెంటర్) తదితరులు పాల్గొన్నారు.

## 100 మీటర్ల జాతీయ జెండాతో నారాయణ విద్యార్థుల భారీ ర్యాలీ





పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) – గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులలో జాతీయ భావాన్ని పెంపొందించేందుకు గురువారం స్థానిక నెహ్రూనగర్ లోని నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆధ్వర్యంలో 100 మీటర్ల జాతీయ జెండాతో నారాయణ విద్యార్థులు పాల్వంచ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని నారాయణ విద్యాసంస్థల ఖమ్మం జిల్లా ఏజిఎం ఎస్ వేణుగోపాల్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో భారతదేశం రాజ్యాంగాన్ని ఉన్నతంగా లిఖించిన అంబెడ్కర్ ఆశయాలను మనం పాటించాలని , విద్యార్థులు ఉన్నత ఆశయాలు ఏర్పరచుకొని అతున్నంత స్థానాలకు చేరుకోవాలని ఉద్బోదించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ పూరేటి నరసింహారావు మాట్లాడుతూ విద్యార్థులు జాతీయత, సమగ్రత భావాలు అలవర్చుకోవాలని కోరారు. నారాయణ పాఠశాల ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీ పాఠశాల నుండి ప్రారంభించి అంబెడ్కర్ సెంటర్ మీదుగా రాజీవ్ గాంధీ మార్కెట్, శాస్త్రి రోడ్ , బస్టాండ్ ఏరియాలో జరిగిన ఈ ర్యాలీలో స్థానికులు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు కూడా ఉత్సాహంగా పాల్గొనే జాతీయ జెండాతో సెల్ఫీ ఫోటోలు దిగారు .ఈ ర్యాలీ లో నారాయణ విద్యార్థులు జాతీయ జెండాలు, ప్లకార్డులతో భారత జాతీయ నాయకుల కు జై అంటూ నినాదాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పూరేటి నరసింహారావు, ఏఓ వి .శ్రీనివాస్, అకాడమిక్ డీన్ డి .రామకృష్ణ , చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ రుచిత , కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ ఏం పద్మ, ఉపాధ్యాయులు మల్లేష్ , సుజిత్, అంజన్ కుమార్, అనూష. శ్వేతా, దీప్తి, కళ్యాణి, నాగూర్ బీ, శ్రీలత, శైలజ, సాఫ్ట్ స్కిల్ టీచర్ నరేష్ , పిఈటి పూర్ణిమ , విద్యార్థులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ సమస్య నివారణలో పోలీసులకు సహకరించాలి

**– ఎస్ఐ రాజమౌళి.**
**– ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతను గుర్తెరగాలి.**
**– సీనియర్ జర్నలిస్టు యండి.ఉస్మాన్ ఖాన్**



ములకలపల్లి, సూర్య (మేజర్న్యూస్) – ప్రతిఒక్కరూ తమ బాధ్యతను గుర్తెరిగి మసలుకుంటే అనేక సమస్యలను అధిగమించవచ్చని ములకలపల్లి పోలీస్ సబ్ ఇన్స్ పెక్టర్ రాజమౌళి అన్నారు. మండల పరిధిలోని జగన్నాథపురం దుకాణదారులకు ట్రాఫిక్ సమస్యలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ ఐ రాజమౌళి మాట్లాడుతూ, మండలం మొత్తంలో జగన్నాథపురం సెంటర్ ఒక్కటే ట్రాఫిక్ సమస్యకు ఆలవాలంగా ఉందని, వ్యాపారులు రోడ్డును ఆక్రమించడం, వాహనాలు రోడ్డుపై నిలపడమే దీనికి కారణమన్నారు. వ్యాపారంలో పోటీతత్వం మంచిదేకాని, అది ట్రాఫిక్ సమస్యలకు కారణం కాకూడదన్నారు. ఈసమస్యను అధిగమించి ప్రమాదాలను నివారించడంలో ప్రజలు పోలీసులకు సహరించాలని కోరారు. తమకు ప్రత్రేకంగా ఎవరిపైనా శత్రుభావం ఉండదని, వ్యాపారులు విషయాన్ని అర్థం చేసుకొని ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఎవరి దుకాణాలముందు వారు కొంతస్థలం ఉండేలా చూసుకోవాలన్నారు. కనీసం మనిషికూడా మెసిలే పరిస్థితి లేకుండా సరుకంతా రోడ్డుపై సర్దితే ట్రాఫిక్ నమస్య తలెత్తదా? ప్రమాదాలు జరగవా అని ఆయన ప్రశ్నించారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించాలని, ఇద్దరికి మించి ద్విచక్ర వాహనంపై ప్రయాణించవద్దని, వాహనాలు ఎక్కడ బడితే అక్కడ అడ్డదిడ్డంగా నిలపవద్దని, నిబంధనలు అతిక్రమిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, మస్జిదె ముహమ్మదియ మైనారిటీ అద్యక్షులు యండి. ఉస్మాన్ ఖాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత కలిగి ఉండాలని, సమాజానికి హాని కలిగించే సమస్త కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కోరారు. ఎవరికివారు బాధ్యతగా కాస్త వెనక్కి జరిగి ట్రాఫిక్ సమస్యను నివారించాలని సూచించారు. అందరూ ఒక వరుస క్రమంలో ఉంటే ఎవరి వ్యాపారం వారు హాయిగా చేసుకోవచ్చని, ఒకరు ముందుకు జరిగితే అది చూసి తామెక్కడ వెనుకబడిపోతామేమోనని మరొకరు రోడ్డుపైకి వస్తున్నారని, వ్యాపార వస్తువులు రోడ్డుపై పెట్టడంలో ఒకరికొకరు పోటీ పడటంవల్లనే ఈ సమస్య ఉత్పన్నమవుతోందన్నారు. దీనివల్ల ట్రాఫిక్ సమస్యతో పాటు, అధికారుల దృష్టిలో చులకన అయిపోతున్నారని, పదే పదే చెప్పించుకోవలసి రావడం సిగ్గుచేటన్నారు. బాధ్యతగల పౌరులులకు, వ్యాపారస్తులకు ఇది గౌరవప్రదం కాదన్నారు. సమావేశంలో మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ జబ్బార్ , కానిస్టేబుల్ తిరుపతి, అంజి, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# 14 వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఇల్లందులో భారీ ర్యాలీ





ఇల్లందు, సూర్య(మేజర్న్యూస్) – 14 వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక వివిధ శాఖల ప్రభుత్వ అధికారులతో పాటు పట్టణంలోని వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు జాతీయ ఓటర్ల దినోత్సవ జెండాలను చేత బూని, ఓటు హక్కు ఉన్న ప్రతిఒక్కరు ఓటును సద్వినియోగం చేసుకోవాలని నినాదాలు చేశారు. అనంతరం తాసిల్దార్ రవికుమార్ మాట్లాడుతూ 18 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని, ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు తాసిల్దార్ కోట రవికుమార్, పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.కరుణాకర్, ఎండిఓ బాలరాజు, ఆర్ఐ పద్మ, ప్రభుత్వ ప్రైవేటు కళాశాల ప్రిన్సిపల్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సంఘవిద్రోహ శక్తులకు సహకరించవద్దు

**– నూతన వ్యక్తులు సంచరిస్తే పోలీస్ వారికి సమాచారం ఇవ్వండి సీఐ శివ ప్రసాద్**

పినపాక, సూర్య (మేజర్న్యూస్) – ఆదివాసీలు సంఘవిద్రోహక శక్తులకు సహకారించవద్దని సీఐ శివప్రసాద్ కోరారు. పినపాక మండలం గోపాలరావుపేట గ్రామపంచాయతీ పరిధిలో గల చింతలపాడు వలస ఆదివాసి గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా సిఐ శివప్రసాద్ మాట్లాడుతూ ఆదివాసి యువత సంబంధం లేని విషయాల్లో జోక్యం చేసుకొని కేసుల్లో ఇరుక్కోవద్దని సూచించారు. మావోయిస్టులు మాయ మాటలు చెప్పి సరిహద్దులు దాటి ఇతర రాష్ట్రాలకు పోతారని, అనంతరం అమాయకులైన ఆదివాసీలు కేసులతో కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. స్థానిక ప్రజలు, పోలిసుల కృషి ఫలితంగా ఎలాంటి సమస్యలు లేకుండా ప్రస్తుతం వలస ఆదివాసి గ్రామాలు, పల్లెలు ప్రశాంతంగా ఉన్నాయన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ మాత్రమే కాకుండా ప్రజల కష్టసుఖాల్లో పోలీసులు పాలు పంచుకుంటారన్నారు. పోలీసులు మీకోసంలో భాగంగా ఆదివాసి గ్రామాల్లో సైతం వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. గ్రామాల్లో నూతన వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వాలని మిరప కోతల విషయంలో నూతన వ్యక్తులు గ్రామాల్లోకి సంచరించే అవకాశం ఉందని అనుమానిత వ్యక్తుల వివరాలు వెంటనే పోలీస్ శాఖకు తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యం గా ఉంచుతామన్నారు. డయల్ 100 కి గాని పోలీస్ శాఖ నెంబర్లకు గాని ఫోన్ చేయవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటప్పయ్య, స్థానిక పోలీస్ సిబ్బంది సిఆర్పిఎఫ్ సిబ్బంది, పాల్గొన్నారు.




# ట్రాఫిక్ సమస్య నివారణలో పోలీసులకు సహకరించాలి

**– ఎస్ఐ రాజమౌళి.**
**– ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతను గుర్తెరగాలి.**
**– సీనియర్ జర్నలిస్టు యండి.ఉస్మాన్ ఖాన్**





ములకలపల్లి, సూర్య (మేజర్న్యూస్) – ప్రతిఒక్కరూ తమ బాధ్యతను గుర్తెరిగి మసలుకుంటే అనేక సమస్యలను అధిగమించవచ్చని ములకలపల్లి పోలీస్ సబ్ ఇన్స్ పెక్టర్ రాజమౌళి అన్నారు. మండల పరిధిలోని జగన్నాథపురం దుకాణదారులకు ట్రాఫిక్ సమస్యలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ ఐ రాజమౌళి మాట్లాడుతూ, మండలం మొత్తంలో జగన్నాథపురం సెంటర్ ఒక్కటే ట్రాఫిక్ సమస్యకు ఆలవాలంగా ఉందని, వ్యాపారులు రోడ్డును ఆక్రమించడం, వాహనాలు రోడ్డుపై నిలపడమే దీనికి కారణమన్నారు. వ్యాపారంలో పోటీతత్వం మంచిదేకాని, అది ట్రాఫిక్ సమస్యలకు కారణం కాకూడదన్నారు. ఈసమస్యను అధిగమించి ప్రమాదాలను నివారించడంలో ప్రజలు పోలీసులకు సహరించాలని కోరారు. తమకు ప్రత్రేకంగా ఎవరిపైనా శత్రుభావం ఉండదని, వ్యాపారులు విషయాన్ని అర్థం చేసుకొని ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఎవరి దుకాణాలముందు వారు కొంతస్థలం ఉండేలా చూసుకోవాలన్నారు. కనీసం మనిషికూడా మెసిలే పరిస్థితి లేకుండా సరుకంతా రోడ్డుపై సర్దితే ట్రాఫిక్ నమస్య తలెత్తదా? ప్రమాదాలు జరగవా అని ఆయన ప్రశ్నించారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించాలని, ఇద్దరికి మించి ద్విచక్ర వాహనంపై ప్రయాణించవద్దని, వాహనాలు ఎక్కడ బడితే అక్కడ అడ్డదిడ్డంగా నిలపవద్దని, నిబంధనలు అతిక్రమిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, మస్జిదె ముహమ్మదియ మైనారిటీ అద్యక్షులు యండి. ఉస్మాన్ ఖాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత కలిగి ఉండాలని, సమాజానికి హాని కలిగించే సమస్త కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కోరారు. ఎవరికివారు బాధ్యతగా కాస్త వెనక్కి జరిగి ట్రాఫిక్ సమస్యను నివారించాలని సూచించారు. అందరూ ఒక వరుస క్రమంలో ఉంటే ఎవరి వ్యాపారం వారు హాయిగా చేసుకోవచ్చని, ఒకరు ముందుకు జరిగితే అది చూసి తామెక్కడ వెనుకబడిపోతామేమోనని మరొకరు రోడ్డుపైకి వస్తున్నారని, వ్యాపార వస్తువులు రోడ్డుపై పెట్టడంలో ఒకరికొకరు పోటీ పడటంవల్లనే ఈ సమస్య ఉత్పన్నమవుతోందన్నారు. దీనివల్ల ట్రాఫిక్ సమస్యతో పాటు, అధికారుల దృష్టిలో చులకన అయిపోతున్నారని, పదే పదే చెప్పించుకోవలసి రావడం సిగ్గుచేటన్నారు. బాధ్యతగల పౌరులులకు, వ్యాపారస్తులకు ఇది గౌరవప్రదం కాదన్నారు. సమావేశంలో మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ జబ్బార్ , కానిస్టేబుల్ తిరుపతి, అంజి, వ్యాపారస్తులు పాల్గొన్నారు.



# సంఘవిద్రోహ శక్తులకు సహకరించవద్దు

**– నూతన వ్యక్తులు సంచరిస్తే పోలీస్ వారికి సమాచారం ఇవ్వండి సీఐ శివ ప్రసాద్**

పినపాక, సూర్య (మేజర్న్యూస్) – ఆదివాసీలు సంఘవిద్రోహక శక్తులకు సహకారించవద్దని సీఐ శివప్రసాద్ కోరారు. పినపాక మండలం గోపాలరావుపేట గ్రామపంచాయతీ పరిధిలో గల చింతలపాడు వలస ఆదివాసి గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా సిఐ శివప్రసాద్ మాట్లాడుతూ ఆదివాసి యువత సంబంధం లేని విషయాల్లో జోక్యం చేసుకొని కేసుల్లో ఇరుక్కోవద్దని సూచించారు. మావోయిస్టులు మాయ మాటలు చెప్పి సరిహద్దులు దాటి ఇతర రాష్ట్రాలకు పోతారని, అనంతరం అమాయకులైన ఆదివాసీలు కేసులతో కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. స్థానిక ప్రజలు, పోలిసుల కృషి ఫలితంగా ఎలాంటి సమస్యలు లేకుండా ప్రస్తుతం వలస ఆదివాసి గ్రామాలు, పల్లెలు ప్రశాంతంగా ఉన్నాయన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ మాత్రమే కాకుండా ప్రజల కష్టసుఖాల్లో పోలీసులు పాలు పంచుకుంటారన్నారు. పోలీసులు మీకోసంలో భాగంగా ఆదివాసి గ్రామాల్లో సైతం వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. గ్రామాల్లో నూతన వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వాలని మిరప కోతల విషయంలో నూతన వ్యక్తులు గ్రామాల్లోకి సంచరించే అవకాశం ఉందని అనుమానిత వ్యక్తుల వివరాలు వెంటనే పోలీస్ శాఖకు తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యం గా ఉంచుతామన్నారు. డయల్ 100 కి గాని పోలీస్ శాఖ నెంబర్లకు గాని ఫోన్ చేయవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటప్పయ్య, స్థానిక పోలీస్ సిబ్బంది సిఆర్పిఎఫ్ సిబ్బంది, పాల్గొన్నారు.




# రైతు ఉత్పత్తి దారుల సంఘము ద్వారా మినీ రైస్ మిల్ ఏర్పాటు



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – దమ్మపేట మండలంలో 2021 సంవత్సరములో స్థాపించబడిన దమ్మపేట పామ్ ఆయిల్ ఫెడ్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో మినీ రైస్ మిల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఎఫ్ పి ఓ సెంట్రల్ సెక్టార్ 10,000 ఎఫ్ పి ఓ స్కీం ద్వారా ఏయాక్సెస్ డెవలప్మెంట్ సర్వీసెస్ వారు ఏర్పాటు చేసారు. దీనికి ఆర్థిక సహాయం చేసినవారు నాఫెడ్. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం రైతుల ఆదాయము రెట్టింపు చేయడము మరియు ఉత్పదాక ఖర్చులను తగ్గించడం, రైతులకు కావాల్సిన ఎరువులు టి ఎస్ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడం వలన రవాణా ఖర్చులు మినహాయింపు ఇస్తుంది. దీని వల్ల రైతులకు కొంత తక్కువ ధరకు అందుబాటులో లభిస్తాయి. ఈఎఫ్‌పిఓ ఆధ్వర్యంలో కొత్తగా ప్రాసెసింగ్ యూనిట్ మినీ రైస్‌మిల్ ఏర్పాటు చేయడం జరిగింది తెలిపారు. మన రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి మన రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని మరింత బలోపేతం చేసుకునే విధంగా రైతులందరూ సహకరించాలని చెప్పడం జరిగింది. ఉత్తమ రైతు అవార్డు గ్రహీత అంకత ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మన కోసం ఏర్పాటు చేసిన మన ఎఫ్ పి ఓ ను మరింత బలోపేతం చేసే విధంగా కార్యాచరణ చేయాలని రైతులకి సంఘ డైరెక్టర్లకి సూచనప్రాయంగా చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో పామాయిల్ రాష్ట్ర సంఘము డైరెక్టర్ కొయ్యల అచ్యుతరావు, ఆదర్శ రైతు యాట్ల వెంకమ్మ,మల్కారం సర్పంచ్ పామాయిల్ రైతు రూప్ సింగ్,ప్రాజెక్ట్ మేనేజర్ సుబ్బారావు, కో ఆర్డినేటర్లు కాళేశ్వరావు, రవిశంకర్,ఎఫ్ పి ఓ డైరెక్టర్లు కునుసోతు చిట్టిబాబు, గడ్డం వెంకటేశ్వరరావు, సిద్దిన చలపతిరావు, యాట్ల వెంకమ్మ, సీఈవో రమేష్, అకౌంటెంట్ ప్రవీణ్,యాట్ల నాగరాజు, సంఘం పోతురాజు, రైతులు పాల్గొనడం జరిగింది.

## లంబాడి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా అశోక్



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – లంబాడి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా మాలోత్ అశోక్ ను ఎన్నుకున్నట్లు గురువారం తెలిపారు. అశోక్ మాట్లాడుతూ లంబాడి సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం లో రాష్ట్ర అధ్యక్షులు కొర్ర లక్ పతి నాయక్ నియమించినట్లు తెలిపారు. జాతి ఐక్యత కోసం, అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తారని అన్నారు, తను నియమించిన సంక్షేమ సంఘం కార్యవర్గానికి అధ్యక్షునికి కృతజ్ఞతలు తెలిపారు.

## దిశ కమిటీ సమావేశం లో గళం వినిపించిన దిశ కమిటీ సభ్యుడు గారపాటి



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా అధ్యక్షత న 42 కేంద్ర ప్రభుత్వ పథకాలపై దిశా కమిటీ సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్లమెంటరీ పార్టీ ఫ్లోర్ లీడర్ నామా నాగేశ్వరరావు, మొహబాద్ ఎంపీ, కమిటీ చైర్మన్ మాలోత్ కవిత, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, కొత్తగూడెం మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి, 23 మండలాల మండల పరిషత్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమం లో మందలపల్లి ఉప సర్పంచ్ జిల్లా దిశ కమిటీ సభ్యుడు గారపాటి సూర్యనారాయణ మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ లో దమ్మపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 24 గంటలు డ్యూటీ డాక్టర్ లను నియమించాలి అని, అదనపు అంబులెన్స్ ను కేటాయించాలి అని, నేషనల్ హైవే పై ముష్టిబండ మం గ్రామాలకు సైడ్ డ్రైన్, సెంట్రల్ లైటింగ్ తో డివైడర్ వంటి మౌలిక వసతుల కల్పన, అయ్ పి డి ఎస్ పథకం లో ప్రతి గ్రామం లో అదనపు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన, జాతీయ ఉపాధి హామీ, జిల్లా ఖనిజ నిధి ట్రస్ట్ నుంచి మండలం లో బీ టీ రోడ్ ల నిర్మాణానికి నిధులు కేటాయించాలి అని ప్రతిపాదనలు చేయగా ఎంపీ కలెక్టర్ లు సానుకూలం గా స్పందించారు.



# మద్యం సిండికేట్ పై చర్యలు తీసుకోండి



**– ఎస్పీ రోహిత్ రాజ్ కు పిర్యాదు**
**– నూతనంగా భాద్యతలు స్వీకరించిన ఎస్పీకి సన్మానం**
**– బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్**

కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) – నియోజకవర్గంలో నిబంధనలు విరుద్ధంగా మద్యం సిండికేట్ వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్ కోరారు. గురువారం పార్టీ శ్రేణులతో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ గా భాధ్యతలు స్వీకరించిన రోహిత్ రాజ్ కు అభినందనలు తెలిపి,నిబంధనలకు విరుద్ధంగా మద్యం సిండికేట్ వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వకంగా పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ కొత్తగూడెం, పాల్వంచ, రామవరం, సుజాత నగర్ ప్రాంతాలలో ఎక్సైజ్ అధికారుల, రాజకీయ నాయకుల అండదండలతో మద్యం వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి స్టాక్ పాయింట్లను ఇష్టారీతిన ఏర్పాటు చేసుకొని అక్కడి నుండి అధిక ధరలకు మద్యం సరఫరా చేస్తున్నారని, సదరు స్టాక్ పాయింట్ల నుండి బెల్ట్ షాప్ లకు మద్యం సరఫరా చేయడం మూలంగా గ్రామీణ ప్రాంతాల్లో తరచూ గొడవలు జరిగి లా అండ్ ఆర్డర్ సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు చేస్తున్న వారిని గుర్తించి వారి లైసెన్స్ రద్దు చేసి, సదరు వ్యక్తులపై పిడి యాక్ట్ నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగుల రవికుమార్, అసెంబ్లీ అధ్యక్షుడు చేనిగరపు నిరంజన్ కుమార్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మాంసం విక్రయాలు వద్దు

**– తహసీల్దార్ వీర భద్ర ప్రసాద్**



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) గణతంత్ర దినోత్సవ సందర్భంగా పినపాక మండల వ్యాప్తంగా మద్యం, మాంసం విక్రయాలు వద్దని పినపాక తహసీల్దార్ వీర భద్ర ప్రసాద్ సూచించారు. గురువారం సాయంత్రం పినపాక తాసిల్దార్ కార్యాలయంలో మాట్లాడారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రతి ఒక్కరు హాజరుకావాలని పిలుపునిచ్చారు. మద్యం ,మాంసం విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.

## కామవరపు లలితమ్మ పుట్టినరోజు సందర్బంగా అస్సిసులు అందుకున్న అభిమానులు..



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – స్వర్గీయ కామవరపు పురుషోత్తమ శాస్త్రి సతీమణి, వేద పండితులు బ్రహ్మశ్రీ దైవజ్ఞ శ్రీ శ్రీ కామవరపు విజయమారుతి శర్మ మాతృమూర్తి కామవరపు లలితమ్మ జన్మదినం సందర్భంగా వారి అభిమానులు గురువారం వేద పండితులు కామవరపు విజయ మారుతి శర్మ నివాసానికి చేరుకొని లలితమ్మ ఆశీర్వచనం తీసుకున్నారు, ఈ క్రమంలోనే అమ్మ ఆశీస్సులతోపాటు అమ్మ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లాలని అభిమానులు ఆకాంక్షించారు.

# ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికైన ఎంపీఓ

**– జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నేడు అవార్డు అందుకోనున్న ఎంపీఓ**

పినపాక, సూర్య (మేజర్ న్యూస్) గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పినపాక మండల ఎంపీఓ వెంకటేశ్వరరావు ఉత్తమ సేవా పురస్కారం అవార్డుకు ఎంపికయ్యారు.నేడు జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా చేతుల మీదుగా ఈ అవార్డును ఎంపీఓ వెంకటేశ్వరరావు తీసుకోనున్నారు.మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన పినపాక మండలంలో ఉన్న మారుమూల గ్రామాలలో తనదైన శైలిలో అభివృద్ధికి పాటుపడుతూ తన వంతుగా చేస్తున్న విశేష కృషికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఈ అవార్డుకి ఎంపిక చేసింది. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉద్యోగిగా ఎంపికతో పాటు ప్రశంసా పత్రము అందుకోనున్నారు. ఈ సందర్భంగా ఎంపీఓ వెంకటేశ్వరరావును పినపాక మండల ప్రజలు, పలువురు ప్రజాప్రతినిధులు అభినందించారు.రానున్న రోజుల్లో మరింత మెరుగైన సేవలు అందిస్తూ రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉద్యోగిగా నిలువాలని పలువురు ఆకాంక్షించారు.

